# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

## కామేశమూ - కరోడ్‌పతీ

- గరిమెళ్ళ నాగేశ్వరరావు

కామేశానికి అసలీమధ్యన రాత్రుళ్లు బొత్తిగా నిద్ర పట్టడంలేదు. కనీసం పగటిపూట ఆఫీసులోనైనా ఆవులింతలు రావడంలేదు.

అలాగని అదేమైనా స్లీపింగ్ డిజార్డరా.. అంటే ఉహూ .. కానేకాదు.

అతనికి పైల్స్ కంప్లయింటేదీ లేకపోయినప్పటికీ కూర్చున్నచోట కుదురుగా కూర్చోలేక పోతున్నాడు పాపం.

మాటిమాటికీ బుర్రగోక్కుంటూ.. ఉన్న నాలుగు వెంట్రుకలనీ పీక్కుంటూ.. తెగ హైరానా పడిపోతున్నాడు. అలాగని అతని బుర్రనిండా పేలున్నాయనుకుంటే పొరపాటే.

ఆ మాటకొస్తే అతడి బుర్రా... అంగారక గ్రహమూ.. రెండూ ఒక్కటే. దానిమీద ఎలాంటి జీవరాళుల ఉనికికీ తావేలేదు. మూడువైపుల మాత్రం అక్కడక్కడ 'డై' పూసిన జుత్తు ఫెవికాల్‌తో అతికించినట్టుండి.. మధ్యలో భాగమంతా తళతళా మెరుస్తూంటుంది.

అందువలనే ఏమో.. పక్కింటి సోషల్ మాష్టారొక సారి..

''బాబూ కామేశం! నేను క్లాసులో పిల్లలకి ద్వీపకల్పం గురించి చెప్పేటప్పుడు నువ్వొకసారి మా స్కూలుకి రా. నీ తలకాయని చూపిస్తే పిల్లలకి పాఠం బాగా బుర్రకెక్కుతుందంటూ'' ప్రాధేయపడ్డాడు.

చిర్రెత్తుకొచ్చిన కామేశం ఆయన్ని చెడామడా తిట్టి ఆనాటినుంచీ మాటలు కూడా మానేశాడు.

''నీబుర్రని చూసినప్పుడల్లా తిరుపతిలో పోయిన నా ఇత్తడి మరచెంబు గుర్తొస్తుందిరా అబ్బాయ్'' అన్నం



## కారణం

''మీ అమ్మగారు పెళ్లికెళ్లి వారంరోజులయింది. తొందరగా తీసుకు రండి'' అంది భార్య.

''అబ్బా! మా అమ్మంటే నీకెంత ప్రేమ'' అన్నాడు భర్త.

''ప్రేమా పాడా? పెళ్లికి నా పట్టుచీర కట్టుకెళ్లింది. అందుకని...''

## హత్య

''నువ్వు హత్య జరుగుతుండగా కళ్లారా చూసావా?'' అడిగాడు జడ్జి.

''చూసాను యువరానర్!'' చెప్పాడు సాక్షి.

''అంత అర్ధరాత్రివేళ నువ్వు అక్కడికెందుకెళ్లావ్?''

''నాకు నిద్రలో నడిచే అలవాటుంది.''

## సాక్ష్యం

''నీ భార్య ఆత్మహత్య చేసుకున్నది అనడానికి సాక్ష్యం ఉందా?'' అడిగాడు జడ్జి.

''ఉంది యువరానర్'' చెప్పాడు ముద్దాయి.

''ఎవరు?''

''నా ప్రియురాలు!''

## జీవితం

''జీవితం అంటే 'ఆగు, చూడు, విను'... అంతే!'' వేదాంతిలా చెప్పాడు కొత్తగా ప్రేమించి పెళ్లి చేసుకున్న రమేష్.

''అంటే?'' అడిగాడు రాజు.

''అందమైన అమ్మాయిని చూసి ఆగుతావు. ఆమె అందాన్ని చూసి పెళ్లి చేసుకుంటావు. ఆ తరువాత జీవితాంతం ఆమె మాట వింటావు. ఇదే జీవితం'' వివరించాడు రమేష్.

- శ్రీనివాస్ వల్లాల (నారాయణఖేడ్)

దుకు ఎదురింటి బామ్మగారితోటీ.

''మాష్టారూ... ఒకసారి మీ దువ్వెన ఇస్తారా?'' అని అడిగినందుకు సినిమా హాల్లో కుర్రాడీ తోటీ.

''మన అద్దం పగిలిపోయింది గానీ మీరు కొంచెం ఒంగుంటే నా స్టిక్కర్ బొట్టు సరిచేసుకుంటా'' అన్నప్పుడు భార్య కాంతామణితోనూ తను వచ్చే పోయే దారిలో నిలబడి ''గోల్డెన్ క్యాప్ అంకుల్'' అంటూ ఆటపట్టించే పోకిరీపిల్లలతోటీ..

ఇలా పలుసార్లు అనేక వివాధాలకి వేదికైన అతడి బుర్ర ప్రస్తుతం బాగా వేడెక్కి కోడిగుడ్డులా ఉడికిపోతోంది.

ఉపరితలమంతా గోకడం వలన చారలు పడింది.

దానికో బలమైన కారణమే ఉంది. అది కామేశం కంట్లో.. 'కరోడ్‌పతీ' ప్రోగ్రాం పడడమే.

కామేశానికి చిన్నప్పటినుంచి తను అత్యంత అదృష్టవంతుడినని గట్టి నమ్మకం.

లేకపోతే పదోతరగతి పరీక్ష సరిగ్గా పదిమార్కులతో ఫెయిలయ్యి కుమిలిపోతున్నప్పుడు... మంత్రి గారి కొడుకు కోసం కాబోలు సరిగ్గా పదకొండు మార్కుల మోడరేషన్ ఇచ్చారు.


మరోసారి న్యూస్‌పేపర్ కొనుక్కుందామని తను మధ్యలో దిగిన బస్సు...తననొదిలేసి వెళ్లిపోయినందుకు తెగ బాధపడుతూంటే... ఆ బస్సు కాస్తా సరాసరి నదిలోకి దూకి ప్రయాణీకులంతా హరీమన్నారని తెలిసినప్పుడు..

కామేశానికి తన అదృష్టం మీది నమ్మకం అదేదో సిమెంటు కట్టడమంత గట్టిగా స్థిరపడిపోయింది.

అప్పట్నుంచీ అతడు కొనని లాటరీ టికెట్టు లేదు. పదీ, ఇరవై రూపాయల ప్రైజులు తగిలినప్పుడల్లా..తన అదృష్టానికి మురిసిపోతూ ప్రైజుమనీ కంటే తను టికెట్లకి పెట్టిందే ఎక్కువ అన్న సంగతి మరిచిపోయేవాడు కూడా.

లక్కీడిప్‌లో వచ్చే కారుకోసం గుట్టలు గుట్టలుగా చీరలు కొనడం పత్రికల్లో కూపన్లని నింపి పంపించి ఉచితబహుమతుల కోసం ఎదురుచూడడం కామేశం హాబీలు అయిపోయాయి.

ఏనాటికైనా అదృష్టం కలిసొచ్చి తనో కోటీశ్వరుడు కావాలన్నది కామేశం చిరకాలవాంఛ. ఇలాంటి అతగాడి ఆశకి కొత్తశ్వాసని పోస్తూ 'కరోడ్‌పతీ' ప్రోగ్రాం కంటపడింది.




ఆరోజు నుంచీ అతడి కంటికి కునుకు కరవయ్యింది. రాత్రి తొమ్మిదయ్యిందంటే చాలు కామేశం ఇంట్లో కర్ఫ్యూ పెట్టినట్టే ఉంటుంది. ఎవ్వరైనా తుమ్మినా, దగ్గినా, మాట్లాడినా వాళ్లమీద విరుచుకుపడి అగ్గిరాముడైపోతాడు అతడు.

టీవీలో అడిగే ప్రశ్నలకి క్రిందనిచ్చిన నాలుగు జవాబులూ చూసి అందులో ఏదో ఒకటి టక్కున చెప్పేవాడు కామేశం. తీరా అది కరెక్టయ్యేసరికి ఎగిరి గంతేసి

''చూసావా కాంతామణీ...నేను చెప్పిందే 'బిల్‌కుల్...సహీ జవాబ్'. నేనే అక్కడవుండుంటే ఈసరికి పాతికలక్షలు గెల్చుకునేవాడిని'' అంటూ అరిచి గోల చేసేవాడు.

ఈ వైనమంతా చూసి...చూసి..విసుగెత్తిన కాంతామణి

''ఊరికినే.. అలా టీవీ ముందు కూర్చుని గావుకేకలు పెట్టకపోతే ఆ నెంబరేదో కొట్టి లైను కలుస్తుందేమో ట్రై చెయ్యరాదూ?!'' అంటూ గయ్యమనేది.

అవతల తెలుగు ఛానెల్‌లో ఏడుపుగొట్టు సీరియల్ మిస్సయిపోతున్నానన్నది ఆవిడ అసలు బాధ.

లక్షల రూపాయిలు బహుమతిగా గెల్చుకుని, చెక్కులు అందుకుంటోన్న విజేతలని చూసినప్పుడల్లా ఉద్వేగంతో ఊగిపోతూ 'తనకా ఛాన్స్ ఎప్పుడొస్తుందో' అని దిగులుతో బుర్రగోక్కుంటుండేవాడు కామేశం.

ఆఫీసులో చూస్తే రోజూ ఇదే డిస్కషనూ. కొలీగ్స్ అంతా ఎవరి ప్రయత్నాలు వాళ్లు చేస్తూ... లైను దొరకడం కోసం వేళ్లరిగేలా డయల్ చేస్తున్నారని తెలిసి కామేశం ఇంక తను కూడా ప్రయత్నం మొదలెట్టాలని నిర్ణయించుకున్నాడు.

టైపిస్టు సుశీల అయితే ఒకరోజు కామేశం సీటు దగ్గరికొచ్చి

''మీకు బోలెడంత నాలెడ్జి ఉండబట్టే బోల్డ్ హెడ్డయ్యింది. మీరు కనక ట్రై చేస్తే కోటిరూపాయిల గెల్చుకోవడం గ్యారంటీ. కానీ నాకో లక్ష రూపాయిలిస్తానంటే మీకు మంచి జరగాలని దేముడికి మొక్కుతా'' అంటూ తెగ మోటివేట్ చేసేసింది కామేశాన్ని.

ముందు అర్జంటుగా తనకో సొంత టెలిఫోన్ కావాలి. ఫోన్‌కి అప్లికేషన్ పెట్టాల్సిందే అనుకుంటూంటే...అదృష్టం మరోసారి 'దసరా ఆఫర్' రూపంలో ఎదురొచ్చింది. 'అన్నీ శుభశకునాలే' అని మురిసిపోతూ వెయ్యి రూపాయిల డీడీ తీసుకుని, ఆరుగంటలసేపు హనుమంతుడి తోకంత లైన్లో నుంచుని అప్లికేషన్ సమర్పించాడు కామేశం.

కానీ అసలు కష్టాలు ఇప్పుడే మొదలయ్యాయి అతడికి. కనెక్షను ఇదిగో ఇచ్చేస్తున్నాం... అదిగో ఇచ్చేస్తున్నాం. అంటూ కామేశంతో బంతాడడం మొదలెట్టారు వాళ్లు.

తిరిగి...తిరిగి...కాళ్లరిగి..విసిగిపోయిన కామేశం తను బయలుదేరి ప్రతిసారీ... ఎదురు రావడం కోసం.. ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులందరినీ మార్చి మార్చి ప్రయోగించి చూసాడు.

ముహూర్తాలూ, ఎదుర్లూ, సెంటిమెంట్లూ...ఈ పప్పులేం ఉడకలేదు బవిరిగెడ్డం ఆఫీసరు చేతిలో ఐదొందలు పడ్డతర్వాతనే కాగితం కౌంటర్లు మారింది.

ఈ ప్రయత్నంలో కామేశం సెలవులన్నింటినీ కాకెత్తు

కుపోయింది. నెలజీతం కాస్తా 'ఆటో ఛార్జీలు' గా మారి ఆవిరైపోయింది.

ఇంత జరిగాక... ఆ ఏరియా ఇంజనీరు కాగితాన్ని చూస్తూ..

"మీ ఇల్లు రోడ్డు పాయింటుకి దూరంగా ఎక్కడో డొంకల్లో ఉంది. అదంతా జంగిల్ ఏరియాలా ఉంది. కేబుల్ పాతేందుకు, గొయ్యి తవ్వడానికి వర్కర్స్ అందుబాటులో లేరు. కాబట్టి గొయ్యి మీరు తవ్వుకుంటే కేబుల్ మేము రన్ చేస్తాం" అన్నాడు.

కామేశానికి కళ్లల్లో నీళ్లు తిరిగాయ్. కూలీలని పెట్టి గొయ్యి తవ్వించేందుకు ప్రస్తుతం చేతిలో డబ్బుల్లేవు. గొయ్యి లేకుండా ఫోను రాదు.. ఎలా?

తన బట్ట బుర్రని మరోసారి గోక్కుని ఒక నిర్ణయానికొచ్చాడు.

• • •

రాత్రి పదకొండు గంటలయ్యింది. కాంతామణీ, పిల్లలూ హాయిగా నిదురపోతున్నారు. ఉర్లో కూడా ఏ అలికిడీ వినిపించడంలేదు.

కామేశం నెమ్మదిగా పెరటి తలుపులు తెరుచుకుని బయటికి వచ్చాడు. తలమీంచి నల్లటి కంబళీనొకదాన్ని ముసుగేసుకుని చేతిలో పదునైన గడ్డ పలుగు పట్టుకుని... చకచకా రోడ్డు పాయింటుకి చేరుకున్నాడు.

'తెల్లారేసరికి గొయ్యి రెడీ అవ్వాలి' అని కసిగా మనసులో అనుకుని తవ్వడం మొదలెట్టాడు.

ఒంటినిండా చెమటలు పడుతోన్నా...చేతులు బొబ్బలెక్కి మంటపుడుతున్నా... కోటీరూపాయిలు కళ్ల ముందు ఊరిస్తూంటే లేని శక్తి తెచ్చుకుని మరీ తవ్వకం కొనసాగిస్తున్నాడు.

ఇంతలో ఎక్కడినుంచో రయ్యి మంటూ ఒక పోలీసు జీపు దూసుకొచ్చింది. కామేశం కంగారుగా వెనక్కి తిరిగి చూసేలోగానే లాఠీ లాంటిదేదో బలంగా తగలడం... కుయ్యో అంటూ కామేశం నేలకూలడం... ఒకేసారి జరిగిపోయాయి.

అతడికి మెలకువ వచ్చేసరికి తనొక కుర్చీలో ఉన్నాడు చేతులు రెండూ వెనక్కి విరిచి కట్టేయడం వలన ఒళ్లంతా నొప్పులుగా ఉంది.

ఎదురుగా.. ముఖం మీదికి కాంతిని చిమ్ముతూ, అటూ ఇటూ ఊగుతోన్న లైటుని చూసేసరికి...

తనున్నది పోలీస్‌స్టేషన్‌లో అని అర్థమయ్యింది అతడికి. లాకప్‌డెత్ కేసుల కథలన్నీ కళ్లముందు కదలాడుతూంటే కుక్క పిల్లలా వణుకుతూ ఆంజనేయదండకాన్ని అందుకున్నాడు కామేశం.

కామేశం కళ్లు తెరవడాన్ని చూసిన ఎస్సై గుట్కాని నలిపి నోట్లో వేసుకుని "యా హూ.." అంటూ పెద్ద కేక ఒకటి పెట్టి గాల్లో ఎగిరి ఫటీమని కామేశం కడుపులో తన్నాడు కాలితో.

"చచ్చానా నాయనోయ్" అన్న కామేశం కేకలకి పోలీస్ స్టేషన్లో నిద్దురపోతున్న కానిస్టేబుళ్లందరికీ తెలివొచ్చేసింది.

"ఒరేయ్ మర్యాదగా చెప్పు. నువ్వు ఏ దళం వాడివి? మందుపాతర ఎక్కడ దాచిపెట్టావ్... నిజం చెప్పకపోయావో నిన్ను ఎన్‌కౌంటర్లో ఏసెత్తా..." అంటూ భీకరంగా అరుస్తోన్న యస్సై వంక దీనంగా చూస్తూ...

"నాకేం తెలీదు బాబోయ్.." అంటూ లబోదిబోమన్నాడు.

ఒళ్లంత కుళ్లబొడిచి "మధ్యే మధ్యే పానీయం సమర్పయామీ" అన్నట్టు అప్పుడప్పుడు ముఖం మీద నీళ్లు చిలకరిస్తూ రెండు గంటలసేపు టార్చర్ చేసి... ఎస్సై ఆయాసంతో రొప్పుతూంటే...

కొనప్రాణంతో ఉన్న కామేశం ఓపికనంతా కూడగట్టుకుని

"సార్... అది టెలిఫోన్ కేబుల్ కోసం తవ్వుతున్న గొయ్యి. కావాలంటే ఈ ఏరియా ఇంజనీరునడగండి. కథ మొత్తం మీకే తెలుస్తుంది" అన్నాడు చేతులు జోడిస్తూ.

ఇంజనీరొచ్చి సాక్ష్యం చెప్పాక గానీ కామేశాన్ని వదల్లేదు పోలీసులు.

ఒంటినిండా గాయాలతో.. ఎలాగోలా దొర్లుకుంటూ ఇల్లు చేరాడు కామేశం.

"ఏమండోయ్..వీడెవడో మనింట్లోకి దూసుకొచ్చేస్తున్నాడు" అంటూ కంగారుగా తనను చూసి కేకలు పెడుతున్న కాంతామణికి కథని వివరించి...మందులు వాడి...తేరుకుని...మంచం దిగేసరికి నెల తిరిగిపోయింది.

ఇంతలో జాలిపడ్డ ఇంజనీరు దయ వల్ల కాబోలు ఫోన్ కూడా వచ్చేసింది.


టెలిఫోన్ చూసేసరికే కామేశం పోలీసుదెబ్బల్ని మరిచిపోయాడు. తిరిగి 'కరోడ్‌పతీ' నెంబర్ని డయల్‌చేయడం మొదలెట్టాడు.

చూపుడు వేలు సగం అరిగేసరికి...అనుకోకుండా లైను దొరికింది. సరిగ్గా అదృష్టదేవత తలుపుతట్టినట్టు చాలా సులువైన ప్రశ్న వేశారు నిర్వాహకులు "మనదేశ రాజధాని ఏది" అంటూ.

మరోసారి ఎగిరి గంతేసిన కామేశం ఆప్రశ్నకు జవాబు చెప్పాక అవతలినుండి ఎవరిదో కంఠం అభినందనలు చెప్పి తిరిగి పదో తారీఖున ఫోన్ చేస్తామని చెప్పి నెంబర్ తీసుకుంది.

ఆరోజు అడిగే ప్రశ్నలకి కూడా సమాధానాలు కరెక్టుగా చెప్పేస్తే.. ఫ్లైటుకి టికెట్స్ రెడీ చేస్తాం అని చెప్పింది. అయితే.. ఆ రోజు గనక కామేశం ఫోన్ దగ్గర రెడీగా లేకపోయినా, ఫోను పనిచేయకపోయినా "ఛాన్స్

## పొడవు, పొట్టి!



ఈమధ్య ఐస్‌లాండ్‌లో పొడవైన వారు, పొట్టివారిపై సర్వే జరిగింది. 170 సెం.మీ పొడవైన పురుషులు పొట్టివారికన్నా 16 శాతం ఎక్కువగా ధనాన్ని ఆర్జిస్తారని ఆ సర్వేలో వెల్లడైంది. పొడుగ్గా వున్న స్త్రీలు సైతం పొట్టి స్త్రీలకన్నా హెచ్చుగా డబ్బు సంపాదిస్తారని కూడా సర్వేలో తేలింది. పొడుగ్గా వుండే అబ్బాయిలు, అమ్మాయిలు చేత ఎక్కువగా ఆకర్షింపబడుతారట. ఇందువలన పొట్టివారు భయపడి బెంగెపెట్టుకోనవసరంలేదని డ్యాక్టర్ ఆర్మాండ్ లెరోయ్‌లీ తన పరిశోధనల్లో తెలుసుకున్నాడు. ఇది పొట్టివారికి ఓదార్పు. అంతేకాక పొట్టి జనులకు ఓ శుభవార్త కూడా వుంది. పొడవైన వారికన్నా పొట్టివారు ఎక్కువ కాలం జీవిస్తారని డ్యాక్టర్‌గారు సెలవిచ్చారు.

-కొడిమెల


## తొలి ముద్రణ

విదేశీయుల ద్వారా మన దేశానికి వచ్చిన ముద్రణ కళ తొలి తెలుగు పుస్తక ముద్రణకు నాంది పలికింది. 1746వ సంవత్సరంలో తొలిసారిగా తెలుగు పుస్తకం ముద్రణ జరిగింది. జర్మనీలో 'హాలీ' నగరంలో రెవరెండ్ 'బెంజిమిన్ షూల్జ్' అనే వ్యక్తి దీన్ని ముద్రించాడు. ఇది ఒక క్రైస్తవ మత ప్రచార గ్రంథం!


## అతి చిన్న గాలిపటం

వీఫాంగ్ అంతర్జాతీయ గాలిపటాల సంబరంలో వీఫాంగ్ థర్డ్ టెక్స్‌టైల్ ఫ్యాక్టరీలో పనిచేసే జినాన్ (చైనా)కు చెందిన 57 సంవత్సరాల వయసుగల 'టాంగ్ యాన్ షా' అన్న వ్యక్తి అందరికీ అభిమానపాత్రుడయ్యాడు. సూక్ష్మదర్శిని సహాయంతో టాంగ్ మంచి మంచి రంగులతో ప్రకాశించే అతిచిన్న గాలిపటాలను స్వాలో పక్షుల రూపంలో తయారుచేసి, చిన్న అగ్గిపెట్టెలో పెట్టి ప్రదర్శించాడు. ప్రపంచంలోనే అతి చిన్న గాలిపటాన్ని తయారుచేసిన ఘనత ఇతనికే దక్కింది.

- జి.ఎస్.



## నిర్మాతల భయం



సంక్రాంతి సంబరాల్లో కొంతమంది హీరోల చిత్రాలు సంక్రాంతికి విడుదల అవుతున్నాయి. మృగరాజు, దేవీపుత్రుడు అనుకున్నంత హిట్ కాకపోవడంతో నిర్మాతలు పెద్ద హీరోల చిత్రాలు సంక్రాంతికి విడుదల చేయడానికి జంకుతున్నారు. మోహన్‌బాబు చిత్రం అధిపతి, కమల్ చిత్రం అభయ్ సంక్రాంతికి ముందే ముంగిట్లోకి వచ్చాయి. ఇప్పుడు బాలాజీ ఆర్ట్స్ వారి బాలకృష్ణ చిత్రం, మహేష్‌బాబు కౌబాయ్ చిత్రాలు రూపుదిద్దుకుంటున్నాయి. ఇవి సంక్రాంతికి విడుదల చేద్దామా, సంక్రాంతి తరువాత విడుదల చేద్దామా అని నిర్మాతలు ఆలోచిస్తున్నారు.

## వారసులు

రాజకీయ రంగంలోనూ, చలనచిత్ర రంగంలోనూ వారసులే రాజ్యమేలాలన్నది తెలిసిన విషయమే. సినిమారంగంలో అట్టడుగు స్థాయి నుండి అంచెలంచెలుగా ప్రముఖ నిర్మాత స్థాయికి ఎదిగిన ఎడిటర్ మోహన్ చాలా మంచి వ్యక్తి. ఎవరి మనసు నొప్పించడు. తన కొడుకు రాజాను దర్శకుడిగా హనుమాన్ జంక్షన్ చిత్రంద్వారా వెండితెరకు పరిచయం చేయబోతున్నారు. 2002 సంవత్సరంలో ముగ్గురు హాస్యనటుల తనయులు తెలుగు చిత్ర రంగ ప్రవేశం చేయబోతున్నారు. బ్రహ్మానందం, బాబూమోహన్, యం.ఎస్.నారాయణ కొడుకులు కథానాయకులుగా రాబోయే నూతన సంవత్సరంలో వెండితెరకు పరిచయం కాబోతున్నారు.

మిస్సయినట్టే'' అంటూ వార్నింగూ ఇచ్చింది.

కామేశానికి ఓ పక్క ఆనందం.. మరోపక్క టెన్షనూ. పదో తారీఖు కోసం ఎదురుచూపులతో.. బుర్ర వేడెక్కి అట్ల పెనంలా కాలుతోంది. మధ్యలో ఏవేవో ఆలోచనలు.

ఒక వేళ తనని ప్రోగ్రామ్‌కి పిలిస్తే తనతోపాటు మరొకరిని తీసికెళ్లచ్చు.

తనకైతే మంచి ఒంపుసొంపులతో పిటపిటలాడుతోన్న టైపిస్టు సుశీలని తీసికెళ్లాలని ఉంది.

కానీ ఆవిడని తీసికెళ్లడం కాంతామణి చూసిందో అప్పడాల కర్రతో బుర్రని త్యాగరాజకీర్తన పాడించేస్తుంది. అటు బాసుగాడు చూసినా.. అసూయతో అండమానుకి తోయించేస్తాడు.

''ప్చ్...ఎందుకొచ్చిన రిస్క్... ఈసారికి కాంతామణితోనే సరిపెట్టుకుందాం లే'' అనుకున్నాడు నిరుత్సాహంగా.

ఉన్నట్టుండి కామేశం పేద్ద హీరో అయిపోయాడు. ఏనోటవిన్నా అతడి అదృష్టం గురించే చర్చ.

కాబోయే కోటీశ్వరుడంటూ ఫోగడ్తలతో ముంచెత్తి పార్టీలు చేయించుకుంటున్నారు స్నేహితులు.

టైపిస్టు సుశీల అయితే మాటిమాటికీ అతడ్ని పూసుకుని తిరుగుతూ ముసి ముసి నవ్వులు నవ్వుతోంది.

చుట్టాలు, పక్కాల అభినందనలతో ఇంట్లో ఫోను విరామం లేకుండా మ్రోగుతూనే ఉంది.

''మీకు కోటిరూపాయలొస్తే.. మా బ్యాంకులో డిపాజిట్టు చేయండి'' అంటూ బ్యాంకు మేనేజర్లు కామేశం ఇంటి చుట్టూ తిరుగుతున్నారు.

''ఎందుకైనా మంచిది నువ్వు అర్జంటుగా సెక్యూరిటీ పెట్టించుకో. కిట్టనివాళ్ళెవరైనా నువ్వు కోటీశ్వరుడివి కాగానే.. కిడ్నాప్ చేసినా చేయ్యొచ్చు.'' అంటూ సలహా ఇచ్చాడు సుబ్బారావ్.

ఈలోగా పదో తారీఖు కోసం ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. కామేశం ముందు జాగ్రత్తగా స్నేహితులూ, బంధువులూ అందరికీ ఫోను చేసి పదో తారీఖున తనింటికి ఫోన్ చెయ్యొద్దని మరీ మరీ చెప్పాడు.

ఆరోజు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో తెలీదు గనుక..

పాత హిందీ సినిమాల్లో పరిజ్ఞానం ఉన్నవాళ్లనీ, స్పోర్ట్స్ నాలెడ్జ్ ఉన్నవాళ్లనీ, జనరల్ నాలెడ్జ్‌తో టచ్ ఉన్నవాళ్లనీ, పురాణాల గురించి బాగా తెలిసిన ఇద్దరు ముసలాళ్లనీ.. ఇలా అందరూ కలిసి సుమారు పాతికమంది.. ఆరోజు తన ఇంటికి ఆహ్వానించాడు కామేశం.

పదోతారీఖు రానేవచ్చింది. కామేశం ఇల్లంతా జనంతో కిటకిటలాడుతోంది. కాఫీలూ, టిఫిన్లూ, కూల్ డ్రింకులూ, భోజనాలూ ఇలా సకల సౌకర్యాలూ జనానికి అందుతున్నాయ్.

కామేశం ఫోను పక్కనే కూర్చుని తన తలుపు తట్టబోయే అదృష్టదేవత కోసం ఎదురుచూస్తున్నాడు.

టీవీలూ, టేప్ రికార్డర్లూ అన్నీ బంద్ అయ్యాయి. జనంలోంచి ఎవరైనా మాట్లాడాలని నోరుతెరచినా...కామేశం 'హుష్...ష్..ష్'' అంటూ శబ్దం చేసి వాళ్ల నోర్లు నొక్కేస్తున్నాడు.

జనం మాటల గొడవలో ఫోను శబ్దం వినబడదని అతడి బాధ.

రాను రానూ జనాలకి జైల్లో ఉన్న ఫీలింగ్ కలుగుతోంది. ఆ వాతావరణంలో ఇమడలేని పిల్లలంతా చల్లగా జారుకుని బయట ఆటలు మొదలెట్టారు.

మధ్యాహ్నం దాటి సాయంత్రం అయ్యింది. ఫోన్ కనీసం ఒక్కసారి కూడా మ్రోగలేదు. కామేశానికి ఒక పక్క టెన్షనూ...మరో ప్రక్క ఆనందమూ కలిగాయ్.

తనమాటని మన్నించి బంధుమిత్రులెవరూ ఫోన్ చెయ్యనందుకు ఆనందంగా ఉంటే.. తను ఎదురుచూస్తూన్న ఫోన్‌కాల్ ఎంతకీ రానందుకు దిగులుగా ఉంది.

కామేశం స్నేహితులు ఒక్కొక్కరూ ఏదో సాకు చెప్పి మెల్లగా జారుకుంటున్నారు.

కొంతమంది నిద్రమత్తులో అక్కడే జోగుతున్నారు. సకల సదుపాయాలూ అందించి...అందించి...అలిసిపోయిన కాంతామణి ఓ ప్రక్కన కుప్పకూలిపోయింది.

ఫోన్ మాత్రం తన మూగనోము వీడలేదు. తిరిగి టెన్షన్ మొదలయ్యేసరికి కామేశం ముక్కోటి దేవతలకీ మొక్కుకోవడం మొదలెట్టాడు.

ఇంతలో ప్రక్కింటి బాబీగాడు. చేత్తో నల్లని ఒక వైరు పట్టుకుని లోపలికొచ్చి

''అంకుల్ ఈ వైరు మీకు పనికొస్తుందా అని మా మమ్మీ అడగమంది'' అన్నాడు.

ఆ వైరు వంక జాగ్రత్తగా చూసేసరికి కామేశానికి షాక్ కొట్టింది.

ఆవైరు...తన టెలిఫోన్‌దే. ''ఇదెక్కడ దొరికింది నీకు'' అన్నాడు పళ్ళు పటపటలాడిస్తూ.

''అదిగో...బయట ఆ గోడకి వేళ్లాడుతుంటే పింకీగాడూ, నేనూ కల్సి దీన్ని ఉదయాన్నే పీకేసి.. ఇప్పటివరకూ ఆడుకున్నాం. దీన్ని ఇంటికి తీసుకుపోదామనుకుంటే..మా మమ్మీ...మీకేమైనా పనికొస్తుందేమో కనుక్కొని తీసుకోమంది అంకుల్'' బాబిగాడు చెప్పేవేవీ కామేశానికి వినబడడంలేదు.

ఫోను రిసీవర్ ఎత్తి చెవి దగ్గర పెట్టుకుని చూశాడు. డయల్‌టోన్ వినబడడంలేదు.

కామేశం కళ్లముందు నక్షత్రాలు మెరిసాయ్. నెత్తి మీద పిడుగులు కురిసాయ్. కల ఏదో కరిగిపోతూంటే కాళ్లు పాతాళం లోకి కూరుకుపోతున్నాయ్.

''కాఫీలు పట్టుకురండర్రా...'' అంటూ బయటి నుంచి ఎవరో అరుస్తున్నారు.

★

